క్లుప్తంగా

చెరుకు లారీ బోల్తా



పడిపోయిన చెరుకు లారీ

శ్రీరంగరాజపురం: మండలంలోని దేవళంపేట నుంచి 49 కొత్తపల్లెమిట్ట మీదుగా నెలవాయి లోని షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలిస్తున్న లారీ ఆదివారం కమ్మపల్లె సమీపంలోని మలుపు వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. అయితే రాకపో కలకు అంతరాయం కలిగింది. ఈ ప్రాంతంలో మలుపులు ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు వాహనాల వేలం

నగరి: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన మోటార్‌సైకిళ్లను సోమ వారం వేలం వేయనున్నట్లు సీఐ శ్రీవాసంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో వాహనాలు పాల్గొ నవచ్చన్నారు. వేలం పాటకు వచ్చేవారు జీఎస్టీ కలిగి ఉండాలని, వేలంలో పాడుకున్న మొత్తా నికి జీఎస్టీ, ఇతర పన్నులు కలిపి చెల్లించాల్సి ఉంటుందన్నారు.

విస్తారంగా బెండ సాగు



ఐఆర్ కండ్రిగలో సాగు చేసిన బెండ

నింద్ర: మండలంలోని రైతులు విస్తారంగా బెం డ సాగు చేశారు. మండలంలోని అగరం, అ త్తూరు, నింద్ర, ఎలకాటూరు, చవరంబాకం, శ్రీరామాపురం, ఐఆర్ కండ్రిగ గ్రామాల్లో 14 ఎకరాల్లో బెండ సాగు ఉన్నట్లు ఏఓ తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రైతులు అధికంగా బెండ సాగు చేశారని చెప్పారు. బెం డ కాయల ధరలు గతంలో కిలో రూ. 30 ఉం డగా నేడు కిలో రూ.70 పలకడంతో రైతులు బెండ సాగుపై మొగ్గు చూపారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

నగరి: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పూర్తిస్థాయి భద్రత నడుమ పరీక్షల నిర్వహణ జరిగింది. పట్టణం లోని పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంఎస్ఎంఎన్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సూర్య జూనియర్ కళాశాల, వివేకా నంద జూనియర్ కళాశాలల్లో ఈ ప్రాక్టికల్ పరీ క్షలు నిర్వహించారు.


చెరుకుతోట దగ్ధం



మంటల్లో కాలుతున్న చెరుకు పంట

నగరి: మున్సిపల్ పరిధిలోని నగరిపేట స మీపం ఉన్న హనీఫా సాహెబ్‌కు చెందిన ఏడెక రాల చెరుకు తోట అగ్ని ప్రమాదంలో దగ్ధమైం ది. ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా తోట లో మంటలు రేగాయి. అగ్ని ప్రమాదానికి కార ణాలు తెలియడం లేదు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలా నికి విచ్చేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఏడెకరాల పంట అగ్నికి ఆహుతైంది.

మంచులో ఆట!



పుత్తూరు రూరల్: పట్టణాన్ని మంచు దుప్పటి లా కప్పేసింది. ఆదివారం అంటే బారెడు పొ ద్దెక్కే వరకు దుప్పటి తీయని వారెందరో ఉన్నా రు. అయితే ఉదయాన్నే గ్రౌండ్ కెళ్లి, తమ ఆట లతో ఆనందించే వారు మరెందరో ఉన్నారు. పుత్తూరు లక్ష్మీనగర్ ఎక్స్‌టెంక్షన్‌లో మంచును ఆస్వాదిస్తూ క్రికెట్ ఆడుతూ చిందు లేస్తున్న కుర్రకారును చూస్తే అవగతమవుతుంది. ఈ దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

ప్రయాస ప్రాంగణం



పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో పెచ్చులూడిన సీలింగ్



బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

ఆర్టీసీ బస్టాండ్ రవాణా రంగ ప్రగతి చిహ్నం.. పట్టణ అభివృద్ధికి ముఖద్వారం. నిత్యం తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికు లు వీటినే ఆశ్రయిస్తారు. అయితే ప్యాసింజర్ల కు కనీస వసతుల కల్పన లేదు.. తాగునీరు రాదు.. ఉచిత మరుగుదొడ్డికి తాళం.. పెచ్చులూడుతున్న సీలింగ్ ఇదీ పుత్తూరు బస్టాండ్ దుస్థితి.

- పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యల తిష్ట
- ఉచిత నీరు లేదు
- ఉచిత మరుగుదొడ్లకు తాళాలు

పుత్తూరు రూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు వందల సంఖ్యలో ప్రయా ణం చేస్తున్నారు. అయితే ఈ బస్టాండ్‌లో సమ స్యలు తిష్ట వేశాయి. దీంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. పుత్తూరు ఆర్టీసీ డిపోకు ఆదాయం వస్తున్నా బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు లేకపో వడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికుల తాకిడి ఉం డే బస్టాండ్‌లో కేవలం ఒకే ఒక తాగునీటి కొళాయి ఉంది. అందులో ఎప్పుడు నీరు వస్తుందో ఎప్పుడు రాదో ఎవరికీ అంతు పట్టడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. దీనికితోడు బస్టాండ్ ఆవరణలోని భవన సీలింగ్ పెచ్చులూడుతోంది. బస్టాండ్‌లోకి అడుగుపెట్టగానే కనిపించే ఈ దృశ్యాన్ని చూసిన ప్రయాణికులు ఎప్పుడు నెత్తిన కూలుతుందోనని బెంబేలెత్తిపోతున్నారు. ఉచిత మరుగుదొడ్లకు తాళా లు వేయడంతో నిరుపయోగం ఉన్నాయి. నగదు చెల్లింపులకు మాత్రం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉన్నాయి. పుత్తూరు పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరుపేద ప్రయాణికులు మూత్ర విసర్జ నకు సైతం డబ్బు చెల్లించాలంటే తలకు మించిన భారంగా భావించి, బహిరంగ ప్రదేశాల్లోకి పరు గులు తీస్తున్నారు. స్వచ్ఛభారత్ పేరిట రూ.లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తు న్నారు. ఇటీవల ముగిసిన మహాశివరాత్రి సం దర్భంగా 53 ప్రత్యేక బస్సులను నడిపిన పుత్తూరు ఆర్టీసీ డిపోకు రూ.11.81 లక్షల ఆదాయం వచ్చిం ది. ఇలా ఆదాయం వస్తున్నా ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని కోరు తున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం



బస్టాండ్‌లో సీలింగ్ పెచ్చులూడి పోతుందని, దాని మరమ్మతు లకు టెండర్లను పిలవడం పూర్తి అయ్యింది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. ఉచిత మరుగుదొ డ్లలో కొందరు వ్యక్తులు మద్యం బాటిళ్లు పడవేస్తుండడంతో తాళాలు వేశాం. త్వర లోనే వాటిని వినియోగంలోకి తీసుకొస్తాం. ప్రయాణి కులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం.

–ప్రశాంతి, ఆర్టీసీ డిపో మేనేజర్, పుత్తూరు

కొమ్మికాలువ కిరువైపులా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు

- రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.70 వేల సాయం



కొమ్మికాలువ వద్ద ఏర్పాటు చేసిన సేఫ్టీ గ్రిల్స్

నగరి: పట్టణంలోని కొమ్మి కాలువపై వేసిన రోడ్డుకి రువైపులా రోజా చారిటబుల్ ట్రస్టు సాయంతో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కాలువ వద్ద రోడ్డుకిరు వైపులా రక్షణ గోడ లేకపోవడంతో ఈ ప్రాంతంలో వాహనాల్లో ప్రయాణించే సమయాల్లో ప్రయాణి కులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రాత్రిళ్లు ఈ సమస్య ఎక్కువగా ఉండేది. ప్రధానంగా కాలువను ఆనుకుని ఉన్న మార్గంలోనే పాఠశాలకు విద్యార్థులు వెళ్లాల్సి ఉంది. దీనిని గుర్తించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తన చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.70 వేల వ్యయంతో రోడ్డుకిరువైపులా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. గ్రిల్స్ ఏర్పాటు చేయడంపై స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

నిబంధనలపై అవగాహన అవసరం



రికార్డులు లేని వాహనం ఫొటో తీస్తున్న ఎస్‌ఐ

పాలసముద్రం: వాహనచోదకులు రోడ్డు భద్రత ని బంధనలపై అవగాహన పెంచుకోవాల్సిన అవస రం ఉందని, హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్‌ఐ బీ సురేష్ తెలిపారు. ఆదివారం తమ సిబ్బందితో క లసి బలిజకండ్రిగ– శోలింగర్ జాతీయ రహదారిపై వాహనచోదకులకు రోడ్డు నిబంధనలపై అవగాహ న కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ద్విచక్ర వా హచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, డ్రైవిం గ్ చేయాలన్నారు. మద్యం తాగి వాహనా లను నడ పడంతో వాహనచోదకుడితోపాటు ఇతరులకు ఇ బ్బంది కలుగుతుందని చెప్పారు. విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. రహదారి భద్రత మనందరి బాధ్యత అనే అంశాన్ని వాహ నచోదకులు గుర్తుపెట్టుకుని, వాహనాలను నడ పాలని తెలిపారు. అనంతరం రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి ఆన్‌లైన్‌లో జరిమానా వేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ చక్రవర్తి పాల్గొన్నారు.

దుష్ప్రచారాలకు అడ్డుకట్టవేయండి



మాట్లాడుతున్న కుమారస్వామి రెడ్డి

నగరి: టీడీపీ నాయకులు చేసే దుష్ప్రచారాలకు అడ్డుకట్టవేయాలని మంత్రి ఆర్కే రోజా సోదరులు కుమారస్వామి రెడ్డి అన్నారు. ఆదివారం విజయ పురం మండలం కోసల నగరంలో పార్టీ నాయ కులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపించే కొద్దీ ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయడం మొదలు పె ట్టాయన్నారు. వారు చేసిన మంచి పనులు చెప్పుకో లేక వైఎస్సార్ సీపీపై బురదచల్లడమే ధ్యేయంగా ఉన్నారన్నారు. వాటిని పార్టీ నాయకులు చాకచక్యం గా తిప్పికొట్టాలన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయ కులు తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామ న్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ రాజగోపాల్, నాయకులు గుణశేఖర్ రెడ్డి, శేఖర్‌రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





విద్యుద్దీప కాంతుల్లో సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం, ఇంద్ర విమాన వాహనంపై స్వామి, అమ్మవార్లు

పుత్తూరు రూరల్: పట్టణంలో ఉన్న శ్రీవల్లి దేవ సేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం గణపతి పూజ చేశారు. అనం తరం స్వామి అమ్మవార్లుకు అభిషేకాలు నిర్వహిం చి, విశేషాలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పిం చారు. సాయంత్రం స్వామి అమ్మవార్లతో కలిసి ఇం ద్ర వాహనంలో పట్టణ పురవీధుల్లో దర్శనమి చ్చారు. మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ తరలివచ్చిన స్వామివారికి ఇంటింటా కొబ్బరి కాయలు కొట్టి, కర్పూరహారతులిచ్చి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసా దాలు పంపిణీ చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆల యాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త సుందరం పర్యవేక్షించారు.

నేటి నుంచి లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీరంగరాజపురం: మండలంలోని మంగుంట గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవు తాయని ఆలయ ధర్మకర్త రమణప్రసాద్ రెడ్డి తెలి పారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు 10 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో లక్ష్మీనరసిం హస్వామివారికి పట్టు వస్త్రాలు అందజేస్తానన్నారు.

మండల మీట్ రేపు

వడమాలపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు మం డల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎం పీడీఓ అరుణ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతిని ధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తప్పక హాజరుకావాలని కోరారు.

దోమల నివారణకు ఫాగింగ్



ఫాగింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పుత్తూరు రూరల్: పట్టణంలో దోమల నివారణ నిమిత్తం మున్సిపల్ సిబ్బంది ఫ్యాగింగ్ చేస్తు న్నారు. ఆదివారం సాయంత్రం 8, 10వ వార్డుల్లో ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన శ్యానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ కాలనీల్లో ఎక్కడైనా డ్రైనే జీలు బ్లాక్ అయితే అక్కడ ఆయిల్ బాల్స్ వేస్తు న్నట్లు చెప్పారు. ఈ బాల్స్ వేయడం ద్వారా డ్రైనే జీల్లోని మురుగునీరు సాఫీగా సాగుతుందని తెలి పారు. పట్టణ ప్రజలు డ్రైనేజీల్లో చెత్త వేకుండా, ప్రతి ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి చెత్తను అందజేయాలని కోరారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ లేకుంటే దోమల బెడద ఉండదని చెప్పారు. రోజుకు రెండు వార్డుల వంతున మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయనున్నట్లు తెలిపారు.

నేడు గృహసారథులకు శిక్షణ

గంగాధరనెల్లూరు: మండలంలోని ఎస్ఎస్ కొండ గ్రామం ప్రసన్నపార్వతీపరమేశ్వరుని కల్యాణ మండ పంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎ స్సార్ సీపీ గృహసారథులకు ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొని, దిశానిర్దేశం చేస్తారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: మండలంలోని సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులకు సోమవారం 10 గంటలకు మండల కేంద్రంలోని హిందూ–ముస్లిం కల్యాణ మండపంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధనంజయవర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా అందజేత



ఓటర్ల జాబితా అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా అందుబాటులో ఉన్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామసాని పద్మనాభరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మం డలానికి సంబంధించిన ఓటర్ల జాబితాను ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రజాప్రతిని ధులు, నాయకులకు అందజేసినట్లు చెప్పారు. మండలంలోని 25 పంచాయతీల్లో ఉన్న గ్రా డ్యుయేట్లను కలిసి, పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయించాలని సూ చించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ని యోజకవర్గానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న శ్యామ్ ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికపై ఉపముఖ్యమం త్రి నారాయణస్వామి ప్రత్యేక చొ రవ తీసుకుంటు న్నట్లు చెప్పారు.

మంత్రికి ఆహ్వానం

పెనుమూరు(కార్వేటినగరం): కాణిపాకంలో ఉన్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి ఐదో తేదీ వరకు నిర్వహించనున్న లక్ష్మో దక లక్ష్మీగణపతి హోమానికి రావాలని ఉప ముఖ్య మంత్రి నారాయణస్వామిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం కాణిపాకం ఆలయ కమిటీ సభ్యు రాలు దూది కాంతమ్మ ఆహ్వానించారు. అనంతరం వినాయక స్వామి జ్ఞాపికతోపాటు స్వామివారి ప్ర సాదం అందజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూదిమోహన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతలకు మంత్రి పరామర్శ



నటరాజన్ కుటుంబసభ్యులతో మంత్రి ఆర్కేరోజా

నగరి: మున్సపాలిటీ పరిధిలోని చింతలపట్టిడలో అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ నా యకుడు ఏజీ ముత్తుస్వామి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం సోదరులు ధర్మలింగం మొదలియార్, నటరాజన్‌ను మంత్రి ఆర్కే రోజా పరామర్శించారు. ఆదివారం వారి నివాసాలకు వెళ్లిన ఆమె వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి భర్త, రాయల సీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, మంత్రి సోదరులు రాంప్రసాద్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణన్, కౌన్సిలర్ మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

ఉదయం చలి.. మధ్యాహ్నం ఎండ



తలపై చున్నీ వేసుకుని వెళుతున్న విద్యార్థినులు

పాలసముద్రం: ఉదయం చలి వణికిస్తుండగా మధ్యాహ్నం భానుడు తన ప్రతాపం చూపుతు న్నాడు. వాతావరణంలో మారుతున్న పరిస్థితుల్లో శని, ఆదివారాల్లో ఎండల తీవ్రత ఎక్కువ కావడం తో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మధ్యాహ్నం ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటుండంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భానుడు తన ప్రతాపాన్ని చూపడంతో విద్యార్థులు విలవిల లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల వరకు చలి వణికిస్తుండగా 11 గంటల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చడంతో ప్రజలు విస్తుపోతున్నారు. ఎండ తీవ్రతను తాళలేక ఉపశమన మార్గాలను ఆశ్ర యిస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



మాట్లాడుతున్న డివిజన్ సంక్షేమ అధికారి

నగరి: వసతి గృహాల్లో ఉంటూ పదో తరగతి చదు వుతున్న విద్యార్థులకు జిల్లా వెనుకపడిన సంక్షేమ శాఖ అధికారులు ఆదివారం ప్రత్యేక శిక్షణ కార్య క్రమం ఏర్పాటు చేశారు. పుత్తూరు, నగరి డివిజన్ సంక్షేమశాఖ అధికారి మునీంద్రయ్య ఆధ్వర్యంలో నగరి పీసీఎన్ ప్రభుత్వ పాఠశాలలో పాలసముద్రం , వెంగళరాజు కుప్పం, వెదురుకుప్పం, పచ్చికాప ల్లం, కతెరపల్లె, నగరి, విజయపురం, జంబాడ, నిం ద్ర, శ్రీరామపురం వసతిగృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగ తులు నిర్వహించారు. గణితం, సైన్స్, ఇంగ్లిషు, హిందీలో నిపుణులు వెంకటేష్, ధనంజయులు, రాఘవేశ్వర్, సుబ్బరాయులు, సురేష్ శిక్షణ ఇచ్చారు. ఒత్తిడి తట్టుకునేందుకు పిల్లలకు యోగ, ధ్యానంపై యోగా మాస్టర్ సుబ్బరాయులు అవ గాహన కల్పించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు నాగరాజు, చంద్రబాబు, కుప్పస్వామి, హేమలత, కోటి హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ చేస్తున్న రైతులు

పాలసముద్రం: మండలంలోని రైతులు ప్రకృతి వ్యవ సాయ విధానంలో పంటను సాగు చేస్తే అధిక దిగు బడులు సాధించవచ్చని ఎస్ఎఫ్ఎంటీ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం శ్రీకావేరిరాజుపురంలో రైతు లకు సర్పంచ్ గాలి మహేష్ బాబు అధ్యక్షతన ప్రకృ తి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయంలో రసాయనాల వాడకం ఉండదని, జీవా మృతం కషాయాలతో సాగు చేయవచ్చన్నారు. ఈ విధానంలో చెరుకు సాగు చేస్తే చీడపీడల ఆశించ వని, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. జీవా మృతం వాడకంతో పంట ఏపుగా వస్తుందన్నారు. ఈ విధానంలో సాగు చేసిన చెరుకు నుంచి బెల్లం తయారీ చేస్తే దాన్ని టీటీడీకి సరఫరా చేస్తా మన్నారు. రైతులకు మార్కెట్ ధర కన్నా ఐదు శాతం ఎక్కువ ధరకు టీటీడీ కొనుగోలు చేస్తుందని తెలి పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పీఆర్పీ ఉష, ఐసీఆర్పీ ప్రతాప్, మునియమ్మ, రైతు మునివేలు పాల్గొన్నారు.

కోడెగిత్తల జోరు–యువత హుషారు







వెదురుకుప్పం: కోడెగిత్తల జోరు..దూసుకుపో తున్న ఎడ్లను కట్టడి చేసేందుకు యువత చూపిన ఉత్సాహం ఆదివారం మండలంలోని పూలవారి కండ్రిగ, కొండకిందపల్లె గ్రామాల్లో దుమ్మురేపిం ది. ముందుగా ఎడ్ల కొమ్ములకు బెలూన్‌లు, పలకలు కట్టి బహుమతులతో సిద్ధం చేశారు. అప్పటికే యువత జల్లికట్టుకు అల్లి వద్ద నిలబ డ్డారు. ఈక్రమంలో ఎడ్లను పందేనికి ఉసిగొల్పా రు. కోడెగిత్తలు రంకెలేసుకుంటూ జన ప్రవా హాన్ని చీల్చుకుని పరుగులు తీశాయి. కొందరు యువకులు ఎడ్ల వేగాన్ని నిలువరించి పలకలను లాక్కొని ఆనందంతో మునిగితేలారు.